బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులకు భీమా చెక్కు అందజేస్తున్న దాస్యం వినయ్ భాస్కర్

కార్యకర్తలను కాపాడుకుంటాం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్
- కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేత

హనుమకొండ, జనవరి 13 : కార్యకర్తలు, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ములకల పల్లి కుమారస్వామి ఇటీవల మరణించారు. కాగా, పార్టీ సభ్యత్వ బీమా చెక్కు రూ.2లక్షలు రాగా, దాస్యం వినయ్ భాస్కర్ వడ్డేపల్లిలోని తన ఇంటి వద్ద సోమ వారం చెక్కును కుమారస్వామి భార్య సవితకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. పార్టీకి బలం కార్యకర్తలేనని, కష్టకాలంలో అంటిపెట్టుకొని ఉన్నవారికి మంచి రోజులు వస్తాయన్నారు. కార్యకర్తల కష్టసుఖాలు తెలిసే పార్టీ ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించిందని దాస్యం వినయ్ భాస్కర్ వివరిం చారు. కార్యక్రమంలో బైరాన్‌పల్లి మాజీ సర్పంచ్ కుందూరు సాంబారెడ్డి, మండ లాధ్యక్షుడు బండి రజినీ, గ్రామ అధ్యక్షులు బైరి మధుకర్‌రెడ్డి, మల్లారెడ్డిపల్లి పీఏ సీఎస్ సొసైటీ వైస్ చైర్మన్ ములకలపల్లి జయశంకర్, గ్రామ మాజీ అధ్యక్షుడు గోగుల శ్రీనివాస్, బీఆర్ఎస్వీ నాయకులు జట్టి రాజేందర్, నాయకులు పిడుగు రాజేందర్, యాదగిరి, శివకుమార్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతకు బహుమతి అందజేత

శాయంపేట, జనవరి 13 : శాయంపేటలో కొద్ది రోజులుగా జరుగుతున్న క్రికెట్ క్రీడోత్సవాలు సోమవారం ముగిశాయి. విజేతలకు మాజీ ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్ బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో శాయంపేట, పత్తిపాక జట్లు ఫైనల్‌లో తలపడ్డాయి. విజేతగా నిలిచిన శాయంపేట జట్టుకు రూ.8,016, రెండో స్థానంలో నిలిచిన పత్తిపాక జట్టుకు రూ.6,016 అందజేశారు. కార్యక్రమంలో నాగుల కల్యాణ్, బాసని అఖిల్, బాల్నె నాగరాజు, కుతాటి రినాకర్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు అందిస్తున్న సుమన్



నక్షత్రశాల పునరుద్ధరణ జరిగేనా?

- స్మార్ట్ నిధులు కేటాయించినా టెండర్లలో జాప్యం
- మూడు నెలల్లో ముగియనున్న పథకం గడువు
- హిందూజా సంస్థ లేఖలకు స్పందించని బల్దియా

మూతపడిన ప్రతాపరుద్ర నక్షత్రశాల

వరంగల్, జనవరి 13 : విద్యార్థులకు ఖగోళశాస్త్ర విజ్ఞానాన్ని అందించే ప్రతాపరుద్ర నక్షత్రశాల పునరు ద్ధరణకు మోక్షమెప్పుడో తెలియని పరిస్థితి నెలకొంది. దశాబ్దానికి పైగా ఎలాంటి 'షో' లేకుండా మూత పడిన నక్షత్రశాలను పునరిద్ధరించడంలో బల్దియా పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిసున్నారు. స్మార్ట్ సిటీలో దీని పునరుద్ధరణకు రూ. 4 కోట్లు కేటాయించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు టెండర్ ప్రక్రియను పూర్తి చేయక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నది. మరో 80 రోజుల్లో స్మార్ట్ సిటీ పథకం ముగియనుంది. పథకం ముగియక ముందే స్మార్ట్ సిటీ నిధులతో పునరుద్ధరణ పనులు చేపట్టాలి. అధి కారులు ఇప్పటికైనా టెండర్ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఉంది.

టెండర్ ప్రక్రియలో జాప్యం..

నిధులు ఉన్నా పునరుద్ధరణ పనుల టెండర్ పనుల్లో జాప్యం జరుగుతున్నది. స్మార్ట్‌సిటీ పథకంలో కేటాయించిన నిధులను వినియోగించుకోకుంటే పథకం ముగిసిన వెంటనే వెనక్కి వెళ్లనున్నాయి. ఈ తరుణంలో అధికారులు త్వరగా టెండర్లు నిర్వహించి నక్షత్రశాల పునరుద్ధరణ పనులు చేపట్టాలి. నక్షత్రశా లలో ప్రొజెక్టర్, సీటింగ్, ప్రదర్శనకు వీలుగా పైక ప్పులో ఉండే డోమ్‌ల మరమ్మతులతో పాటు డాల్బీ సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నది. బల్దియా అధికారులు తొందరగా టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు మొదలు పెడితే స్మార్ట్‌సిటీ పథకం ముగిసేలోపు నక్షత్రశాల పునరుద్ధ రణ పనులు పూర్తి చేయవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతు న్నాయి.

హిందూజా లేఖలకు స్పందిం చని అధికారులు..

వరంగల్ కార్పొరేషన్ ఆవర ణలో రెండున్నర దశాబ్దాల క్రితం హిందూజా సంస్థ ప్రతాపరుద్ర నక్షత్రశాలను ఏర్పాటు చేసింది. అప్పట్లో ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు నక్షత్రశాలకు వచ్చేవారు. పెద్ద సంఖ్యలో వచ్చే విద్యా ర్థులు, సందర్శకుల కోసం స్పెషల్ షోలు వేసేవారు. కాగా, దశాబ్దానికి పైగా నక్షత్రశాల మూతపడినా అధి కారులు పట్టించుకోవడం లేదు. కొన్నిసార్లు అప్పటి కమిషనర్లు దృష్టి సారించి మధ్యలోనే వదిలి వేశారు. అయితే నక్షత్రశాలను ఏర్పాటు చేసిన హిందూజా సంస్థ బల్దియా అధికారులకు పలుసార్లు లేఖలు రాసినా స్పందించ లేదు. దీంతో ఇప్పటి వరకు నక్షత్ర శాల పునరుద్ధరణకు నోచుకోలేదు.

ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు

హనుమకొండ, జనవరి 13 : కలెక్టర్ ప్రావీణ్య జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలం దరూ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలన్నారు. పండుగ అందరికీ భోగభాగ్యాలు అందించాలని, నూతన సంవత్సరంలో సుఖసంతోషా లతో జీవించాలని ఆకాంక్షించారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ఆరుగురిపై కేసు నమోదు

పేకాటాడుతున్న వ్యక్తులను పట్టుకుని, కారు, బైక్ సీజ్ చేసిన పోలీసులు

శాయంపేట, జనవరి 13 : పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగు రిని పట్టుకుని కేసు నమోదు చేసి నట్లు ఎస్సై పర మేశ్ తెలిపారు. సోమవారం రాత్రి గంగిరేణిగూడెం శివారులో కొందరు వ్యక్తులు పేకాడుతున్నారని నమ్మదగిన సమాచారం వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు పేకాట స్థావ రంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసి రూ.9940 నగదు, కారు, బైకు, ఏడు సెల్‌ఫోన్లు, 52 పేకము క్కలు, స్కోర్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఇంటి ముందు వేసిన సంక్రాంతి ముగ్గు

అంబరాన్నంటిన భోగి సంబురాలు

శాయంపేట మండల కేంద్రంలో భోగి మంటలు వేసిన యువకులు

నమస్తే నెట్‌వర్క్, జనవరి 13 : జిల్లాలో భోగి సంబురాలు అంబరాన్నం టాయి. ఉదయాన్నే భోగి మంటలు వేసి పాత వస్తువులను అందులో వేసి దహనం చేశారు. మహిళలు, యువతులు ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులతో భోగికి స్వాగతం పలికారు. ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలు, రేగుపండ్లు పెట్టి అందమైన ముగ్గులతో ప్రతి ఇల్లు ఆకట్టు కున్నది. పంట సిరులు ఇంటికి వచ్చాక జరుపుకునే సంక్రాంతికి పట్టణాల నుంచి కుటుంబ సభ్యులు, దూర ప్రాంతాల నుంచి బంధువులు చేరుకోవడంతో పల్లెలు సందడిగా మారాయి.

సెపక్‌తక్రాలో తెలంగాణకు పతకాలు

సెపక్‌తక్రా డబుల్స్ ఈవెంట్‌లో సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులతో నిర్వాహకులు

- డబుల్స్ ఈవెంట్‌లో మహిళలకు వెండి, పురుషులకు కాంస్యం
- ఉత్కంఠగా కొనసాగుతున్న పోటీలు

హనుమకొండ చౌరస్తా, జనవరి 13 : జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న 34వ సీనియర్ నేషనల్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించారు. నాలుగు విభా గాల్లో (టీం, రెగ్యు, డబుల్స్, క్వాడ్ ఈవెంట్) మెడల్స్ కొల్లగొట్టారు. డబుల్స్ ఈవెంట్‌లో ఉమెన్ సిల్వర్ మె డల్, ఇదే ఈవెంట్‌లో మెన్ బ్రాంజ్ మెడల్స్ సాధిం చారు. రెగ్యు ఈవెంట్‌లో ఫైనల్ మ్యాచ్ ఆలిండియా పోలీస్ టీం-ఢిల్లీ జట్ల మధ్య మంగళవారం జరగ నుంది. ఉమెన్స్‌లో ఆలిండియా పోలీస్ టీం-హ ర్యానా మధ్య తుది పోరు జరగనుంది. వీటితో పాటు క్వాడ్ ఈవెంట్ మ్యాచ్‌తో పోటీలు ముగియనున్నట్లు సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రిక్కల శ్రీని వాస్‌రెడ్డి తెలిపారు. డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కు మార్‌నాయక్, తెలంగాణ సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కానుగంటి సురేశ్‌కుమార్, చైర్మన్ హనుమాండ్ల రెడ్డి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్ పోటీలను పర్యవేక్షించారు.

పరకాల-హుజూరాబాద్ నాలుగు లైన్ల రహదారి పక్కన నిల్వ ఉన్న చెత్త

పత్తాలేని ప్రత్యేకాధికారులు

- పారిశుధ్యంపై పట్టింపేది?
- గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త

ఖాళీగా ఉన్న మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి కుర్చీ

కమలాపూర్, జనవరి 13 : ప్రత్యేకాధికారులు పత్తా లేకుండా పోయారు. పర్యవేక్షణ లేకపోవ డంతో గ్రామాల్లో చెత్త పేరుకు పోయి దుర్గంధం వెదజల్లుతున్నది. జిల్లాలోనే ఎక్కువ గ్రామాలున్న కమలాపూర్ మండలంపై దృష్టి సారించాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. మండ లంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని గ్రామాలతో పాటు మండల ప్రత్యేకాధికారిని నియ మించారు. ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం మండల ప్రత్యేకాధికారిగా రాంరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. గ్రామాల్లో మండల స్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. నెలల తరబడి ప్రత్యేకాధికారులు తమ విధులను నిర్వర్తించడం లేదనే ఆరోపణలున్నాయి. నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రత్యేకాధికారులు మండల పరిషత్, గ్రామ పంచాయతీలకు రాకపోవడం గమనార్హం. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే దారిలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు పెరిగి డ్రైనేజీలు దుర్వాసన వెదజల్లుతు న్నాయి. పరకాల-హుజూరాబాద్ నాల్గు లైన్ల రహదారి పక్కన ప్లాస్టిక్ కవర్లు, చెత్త పేరుకుపోయింది. పారిశుధ్య పనులు, తాగునీటి బావుల్లో క్లోరినేషన్ చేయకపో వడం, డ్రైనేజీల్లో మురుగునీటి నిల్వలు పేరుకుపోతున్నాయి. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు ఉన్నప్పుడు, జిల్లా ఉన్నతాధికారులు వచ్చినప్పుడు మాత్రమే ప్రత్యే కాధికారులుగా పాల్గొంటూ వెళ్లిపోతున్నారు. దీంతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లాంటి ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకు సాగడం లేదనే ఆరోపణలున్నాయి.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్

క్రీడలతో మానసికోల్లాసం

ఆత్మకూరు, జనవరి 13 : క్రీడలు మానసికోల్లాసాన్ని కల్గిస్తాయని బీఆర్ఎస్ ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రవీందర్ తన తల్లిదండ్రులు లలిత -విశ్వనాథం జ్ఞాపకార్థం వాలీ బాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు.

అలరించిన ముగ్గుల పోటీలు

శాయంపేట, జనవరి 13 : శాయంపేటలోని కుమ్మరి వీధిలో భోగి సంద ర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. వివిధ రంగులతో కూడిన రంగవల్లులు అలరిం చాయి. విజేతలకు బీఆర్ఎస్ యూత్ నాయకుడు బేరుగు తరుణ్‌గోపి బహుమ తులను అందజేశారు. ప్రథమస్థానంలో నిలిచిన గుండు నవ్యకు రూ.2,016, దిండిగాల సుప్రియకు ద్వితీయ బహుమతిగా రూ.1016, తృతీయ బహుమతిగా సామల మిన్నుకు చీరె అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి, బాసాని సాయి, ఏనుగుల శ్రావణ్, గిద్దమారి సురేశ్, ఉప్పునూతల మణికేశ్, ఉప్పు రమేశ్, గొలుసు చరణ్, బంటి, సమీర్ డీజే, బాసాని వినయ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకుడు గోపి

నయీంనగర్ : కోమటిపల్లి రోడ్డులో విద్యాధరి స్కూల్ వద్ద వెలగని వీధిలైట్

పండుగ పూట చీకట్లే..

- వెలగని వీధి దీపాలు.. పట్టించుకోని అధికారులు
- అంధకారంలో కోమటిపల్లి, భీమారం, పత్తిపాక



శాయంపేట : వెలగని వీధిలైటు

నయీంనగర్/శాయంపేట, జనవరి 13 : గ్రేటర్ 55వ డివి జన్‌లోని కోమటిపల్లి, భీమా రంలో వీధిలైట్లు వెలుగక సుమారు 3నెలలకు పైగా అవు తుందని పలువురు ఆరోపిస్తు న్నారు. కాలనీ వాసులు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకో వడం లేదని, వీధిలైట్లు కొత్తవి లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని విమర్శిం చారు. రాత్రి వేళ వీధి లైట్లు లేకపోవడంతో పలుచోట్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు బయటికి రావాలంటే జంకుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్ల సమస్యను తీర్చాలని కోరుతున్నారు. అలాగే శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో పండుగ పూట వీధి లైట్లు వెలగక చీకట్లో మగ్గుతోందని స్థానికులు చెప్పారు. సోమవారం రాత్రి వీధి లైట్లు వెలగని ఫొటో లను స్థానికులు వైరల్ చేశారు. చందమామ వెలుగులే ప్రజలకు దిక్కు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పత్తిపాకను పట్టించు కునే వారు లేరా అని ప్రశించారు. పండుగ పూట అయినా ప్రత్యేకాధికారులు వీధి లైట్లు వెలిగించలేక పోయారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చందమామ వెలుగుల్లోనే పండుగను జరుపుకునే దుస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా పత్తిపా కలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్రగాయాలు

హసన్‌పర్తి, జనవరి 13 : రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్రగాయాలైన ఘటన హసన్‌పర్తిలో జరిగింది. ఎస్సై దేవేందర్ కథనం ప్రకారం.. పద్మశాలి కాల నీకి చెందిన చెన్నూరి రాజమౌళి (70) ఆదివారం ఉదయం హసన్‌పర్తికి తన సైకిల్‌పై వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద రోడ్డు దాటుతుండగా వెనుక నుంచి బైకు నడుపుతున్న వ్యక్తి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో రాజమౌళికి రెండు కాళ్లు విరిగి తలకు గాయాల య్యాయి. దీంతో స్థానికులు 108 వాహనంలో హనుమకొండలోని ఓ దవాఖా నకు తరలించారు. సోమవారం బాధితుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కడిపికొండ ఫ్లై ఓవర్ బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలి

కడిపికొండ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఏర్పడిన గుంతను చూపుతున్న సీపీఎం నాయకులు

కాజీపేట, జనవరి 13 : శిథిలావస్థకు చేరుకుం టున్న బాపూజీనగర్-కడిపికొండ ఫ్లై ఓవర్ బ్రి డ్జికి వెంటనే మరమ్మతు లు చేయించాలని సీపీఎం మండల కార్యదర్శి ఓరు గంటి సాంబయ్య డిమాండ్ చేశారు. కాజీ పేట పట్టణం బాపూజీనగ ర్‌లో కడిపికొండ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని సోమవారం పరిశీ లించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిడ్జి నిర్మాణం జరిగి ఏండ్లు గడుస్తుండడంతో శిథిలావస్థకు చేరిందన్నారు. వర్షం నీటి వల్ల రోడ్డంతా గుంతలు పడి, ఇనుప చువ్వలు పైకి లేచాయన్నారు. దీంతో వాహనాలు గుంతల్లో పడి మరమ్మతుకు గురవుతున్నాయని తెలిపారు. నగరంలోకి ప్రవేశం లేకపోవడంతో భారీ వాహ నాలు ఈ బ్రిడ్జి మీదుగానే రాకపోకలు సాగిస్తున్నాయని చెప్పారు. బ్రిడ్జి మీదుగా భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో ప్రకంపనాలు వస్తున్నాయని, కింది నుంచి రైలు మార్గం ఉండడంతో భారీ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నా యని తెలిపారు. ప్రజాప్రతినిధులు స్పందించి ఫ్లై ఓవర్ బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టకుంటే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్య క్రమంలో పార్టీ నాయకులు జంపాల రమేశ్, చంటి రవి పాల్గొన్నారు.

శాయంపేట : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం

ఆత్మకూరు/శాయంపేట, జనవరి 13 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1999- 2000 సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులు సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం (సిల్వర్ జూబ్లీ) ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో 26 మంది ఉపాధ్యాయులు, 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నప్పుడు కలిసి చదు వుకున్న వాళ్లంతా 20ఏండ్లకు ఆత్మీయంగా కలుసుకున్నారు. శాయంపేట మండ లంలోని గట్లకానిపర్తి గ్రామంలోని నాగార్జున స్కూల్‌లో 2004-2005 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. పదో తరగతి పూర్తయ్యాక వివిధ రంగాల్లో స్థిరపడ్డ వాళ్లంతా ఒకే చోట చేరి చిన్నప్పటికి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, ధనుంజయ, రవీం దర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఒక వేదికపై కలిసిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

రైలు కింద పడి ఒకరి ఆత్మహత్య

నెక్కొండ, జనవరి 13 : మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలి యని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సుద ర్శన్ సోమవారం తెలిపారు. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెంది నట్లు చెప్పారు. అతడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో మృతదే హాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. మృతుడి వయసు 50 ఏళ్లు ఉంటుందని, ఎత్తు 5.6 అడుగులు, ఎడమ పక్క ఒంటిపై పుట్టు మచ్చ ఉన్నట్లు తెలిపారు.